## ‘ఇందిరమ్మ’ బిల్లు మింగేశారని ఆత్మహత్యాయత్నం

- సెల్ టవర్ ఎక్కిన పారిశుధ్య కార్మికుడు
- 2012లో మంజూరైన బిల్లు రాలేదని ఆవేదన

మధిర(చింతకాని), జనవరి 9 : గతంలో తనకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి బిల్లు మింగిన వారిపై చర్య తీసుకోవడంతోపాటు తనకు ఇల్లు మంజూరు చేయాలని, లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని ఓ వ్యక్తి సెల్ టవర్ ఎక్కిన ఘటన ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగిలిగొండలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పంచాయతీ పారిశుధ్య కార్మికుడు పామర్తి శ్రీను భార్య లక్ష్మీతిరుపతమ్మ పేరుపై 2012లో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకాగా దీనికి సంబంధించిన బిల్లును మరొకరు కాజేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్న క్రమంలో పామర్తి శ్రీను, అతడి భార్య ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుదారులను యాప్ ద్వారా ఫొటో తీసి సర్వే చేయగా లక్ష్మీతిరుపతమ్మ పేరుపై ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, బిల్లుకూడా చెల్లించినట్టు తేలింది. దీంతో శ్రీను.. ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్సైని ఆశ్రయించగా స్పందించకపోవడంతో సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎస్సై నాగుల్ మీరా సిబ్బందితో చేరుకుని శ్రీనును టవర్ దిగి కిందకు రావాలని కోరారు. ఫోన్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నప్పటికీ దిగొచ్చే పరిస్థితి లేకపోవడంతో అధికారులు, ప్రజల్లో ఆందోళన నెలకొంది.

## పోలీస్ పనితీరుపై ప్రజాభిప్రాయం

### క్యూఆర్ కోడ్ ద్వారా వివరాల సేకరణ : డీజీపీ



హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది పనితీరును తెలుసుకునేందుకు ప్రజల స్పందన కోరుతున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. సీఐడీ డీజీ శిఖా గోయల్ నేతృత్వంలోని కొత్త సాంకేతిక విధానాన్ని అమలులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. నూతన బ్రోచర్‌ను డీజీపీ సీఐడీ ప్రత్యేక సమావేశంలో ఆవిష్కరించారు. సీఐడీ డీజీ శిఖాగోయల్, పోలీసు ఉన్నతాధికారులు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ మాట్లాడారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా పంపాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఐజీపీలు ఎం రమేశ్, వీ సత్యనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, రమేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి 26 అదనపు ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి పండుగ దృష్ట్యా ప్రయాణికుల కోసం దక్షిణమధ్య రైల్వే 26 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ నెల 10 నుంచి 17 వరకు ఈ రైళ్లను నడుపనున్నట్టు పేర్కొన్నారు. సికింద్రాబాద్-అర్సికిరే, విశాఖపట్నం-చర్లపల్లి, బెంగళూరు-కాలబురిగి మధ్య ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు.

## పండుగకు 6,432 ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి పండుగ నేపథ్యంలో 6,432 ప్రత్యేక బస్సులను నడుపనున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. ఈ నెల 10,11,12 తేదీల్లో ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనున్నది. తిరుగుప్రయాణం చేసే వారి కోసం ఈ నెల 19, 20 తేదీల్లో తగిన ఏర్పాట్లు చేసినట్టు ఎండీ సజ్జనార్ తెలిపారు. ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి నుంచి ప్రత్యేక బస్సులను నడుపనున్నామని పేర్కొన్నారు. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయని, మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ముందస్తు రిజర్వేషన్‌ను www.tgsrtcbus.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని, ప్రత్యేక బస్సుల పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040-69440000,040-23450033 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## కొత్తగా 3 కోర్సులకు నోటిఫికేషన్

హైదరాబాద్, జనవరి 9(నమస్తే తెలంగాణ): యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కొత్తగా మూడు కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. కిమ్స్, ఏఐజీ దవాఖానలు, టీ-వర్క్స్ భాగస్వామ్యంతో ఎండోస్కోపీ టెక్నీషియన్, ప్రోటోటైపింగ్ స్పెషలిస్ట్ ప్రోగ్రాం, మెడికల్ కోడింగ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రాం కోర్సులను అందుబాటులోకి తెచ్చారు. మొదటి విడతలో ఆరు కోర్సులను ప్రవేశపెట్టగా, తాజాగా మరో మూడు కోర్సులకు నోటిఫికేషన్ ఇచ్చారు. త్వరలో మరిన్ని కోర్సులను ప్రారంభించేందుకు వర్సిటీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. కోర్సుల వివరాలకు www.yisu.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

## విద్యాశాఖ కార్యదర్శిగా యోగితారాణా

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇద్దరు ఐఏఎస్‌లను ప్రభుత్వం గురువారం బదిలీ చేసింది. పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న యోగితారాణాను విద్యాశాఖ కార్యదర్శిగా, నీటిపారుదల, గనుల శాఖ కార్యదర్శిగా ఉన్న సురేంద్ర మోహన్‌ను రవాణాశాఖ కమిషనర్‌గా నియమించింది. ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్‌కు నీటిపారుదల, గనులశాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సీటెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్, జనవరి 9 (నమస్తేతెలంగాణ): గతేడాది డిసెంబర్14, 15న సీబీఎస్‌ఈ నిర్వహించిన సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్-24 ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. అభ్యర్థులు హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి ctet.nic.in వెబ్‌సైట్ ద్వారా ఫలితాలు చూసుకోవచ్చు. కాగా, ఈ పరీక్షను దేశవ్యాప్తంగా 20 భాషల్లో నిర్వహించారు.

## ‘కార్యదర్శుల’ బదిలీలకు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): వివిధ క్యాటగిరీల్లో పంచాయతీ కార్యదర్శుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 18 మందికి స్పౌజ్, ముగ్గురికి మెడికల్ క్యాటగిరీల్లో ట్రాన్స్‌ఫర్స్‌కు అవకాశం కల్పించింది. వివిధ క్యాటగిరీల్లో ట్రాన్స్‌ఫర్ కోసం 44 మంది కార్యదర్శులు దరఖాస్తులు చేసుకోగా 21 మందికి అవకాశం లభించింది. వీరికి శుక్రవారం పంచాయతీరాజ్ కమిషర్ ఉత్తర్వులు అందించనున్నారు.

## గ్రీన్‌చానల్‌లో ‘పంచాయతీ’ వేతనాలు

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): పంచాయతీ ఉద్యోగుల వేతనాలను ఇక నుంచి గ్రీన్‌చానల్‌లో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు సీతక్క, సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సీఎం మాట్లాడుతూ.. ఉపాధి హామీ, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా నిధులు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మల్టీజోన్-1లో స్పౌజ్ బదిలీలు

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : పోలీసుశాఖ, మినిస్టీరియల్ స్టాఫ్ ఉద్యోగుల స్పౌజ్ బదిలీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. క్యాబినెట్ సబ్‌కమిటీ ఇచ్చిన నివేదికలకు గురువారం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో భార్యభర్తలు ఒకే జిల్లాలో పనిచేయాలని ఎదురుచూస్తున్న వారి ఆశలు ఫలించాయి. అన్ని మల్టీజోన్-1 పరిధిలోని 317 జీవో కింద దరఖాస్తు చేసుకున్న వారికి బదిలీలు చేస్తూ.. ఉత్తర్వులు ఇచ్చారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

| | |
|---|---|
| PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ |
| PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ |
| PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | AMR ఎఎంఆర్ - మౌలాలి |
| PVR గలేరియా - పంజాగుట్ట | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ |
| PVR పివిఆర్ - మూసారంబాగ్ | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి |
| PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి |
| PVR ఐకాన్ - హైటెక్ సిటీ | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా |
| PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి |
| PVR PRISM మాల్ - గచ్చిబౌలి | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి |
| Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ |
| Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ |
| Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ |
| Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్ |
| Cinépolis సుధ - శాలిబండ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| Cinépolis టిఎన్‌ఆర్ ఎ/సి - కొంపల్లి | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ |
| INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ |
| INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ |
| INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి |
| INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | సినీమార్ట్ - ఆర్.సి.పురం |
| INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | జెపి ఎ/సి - చందానగర్ |
| మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

| | |
|---|---|
| PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ |
| PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ |
| PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | AMR ఎఎంఆర్ - మౌలాలి |
| PVR గలేరియా - పంజాగుట్ట | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ |
| PVR పివిఆర్ - మూసారంబాగ్ | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి |
| PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి |
| PVR ఐకాన్ - హైటెక్ సిటీ | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా |
| PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి |
| PVR PRISM మాల్ - గచ్చిబౌలి | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి |
| Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ |
| Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ |
| Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ |
| Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్ |
| Cinépolis సుధ - శాలిబండ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| Cinépolis టిఎన్‌ఆర్ ఎ/సి - కొంపల్లి | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ |
| INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ |
| INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ |
| INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి |
| INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | సినీమార్ట్ - ఆర్.సి.పురం |
| INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | జెపి ఎ/సి - చందానగర్ |
| మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |

సంక్రాంతి శుభాకాంక్షలతో...

నేడే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC CINEMAS యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
Dolby Atmos 4k Laser Projectionతో ప్రారంభ చిత్రం
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

| | |
|---|---|
| PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ |
| PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ |
| PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | AMR ఎఎంఆర్ - మౌలాలి |
| PVR గలేరియా - పంజాగుట్ట | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ |
| PVR పివిఆర్ - మూసారంబాగ్ | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి |
| PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి |
| PVR ఐకాన్ - హైటెక్ సిటీ | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా |
| PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి |
| PVR PRISM మాల్ - గచ్చిబౌలి | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి |
| Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ |
| Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ |
| Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ |
| Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్ |
| Cinépolis సుధ - శాలిబండ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| Cinépolis టిఎన్‌ఆర్ ఎ/సి - కొంపల్లి | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ |
| INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ |
| INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ |
| INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి |
| INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | సినీమార్ట్ - ఆర్.సి.పురం |
| INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | జెపి ఎ/సి - చందానగర్ |
| మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |